సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటి కొండ సీతయ్య

మాట్లాడుతున్న సీతయ్య

తుంగతుర్తి, అక్టోబర్ 22 : ప్రతిపక్ష నాయకులు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును బుల్డోజర్లతో తొక్కిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటి కొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించే విధంగా దేవాలయాలపై దుండగులు దాడి చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా సమస్యలను, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని తెలిపారు. ప్రజల బాధల గురించి మాట్లడుతున్న ప్రతిపక్ష నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కొండగడుపుల వెంకటేశ్ ఉన్నారు.

విద్యార్థి లోకేశ్‌కు ఎస్. ఫౌండేషన్ ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్.ఫౌండేషన్ సీఈఓ వీరన్న

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 22 : తుంగతుర్తి గురుకుల ఎస్టీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఆత్మకూర్.ఎస్ మండలం బోటియా(భూక్యా)తండాకు చెందిన ధరావత్ లోకేశ్ ఇటీవల హనుమకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం సాధించిన జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు ఎంపికయ్యాడు. త్వరలో ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు రవాణా ఖర్చులు, భోజన వసతి కోసం గుంటకండ్ల సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్టు(ఎస్.ఫౌండేషన్) ఆధ్వర్యంలో ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆ ఫౌండేషన్ సీఈఓ మాదంశెట్టి వీరన్న అందజేశారు. లోకేశ్ జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు, అతని కుటుంబ సభ్యులు ఎస్. ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ గడ్డం వెంకటేశ్వర్లు, పీఈటీల సంఘం ప్రధాన కార్యదర్శి అయితగోని శ్రీనివాస్, కిరణ్‌కుమార్, మీసాల శ్రీనివాస్, డి.లింగయ్య, ఆర్.సైదులు, సీహెచ్.దాసయ్య, కె.రవికుమార్, తుంగతుర్తి గురుకుల పీఈటీ కోటేశ్ పాల్గొన్నారు.

రాగి తీగ చోరీ ముఠా అరెస్టు

కోదాడ రూరల్, అక్టోబర్22: నడిగూడెం, మునగాల, పెన్‌పహాడ్ మండలాల పరిధిలో పలు ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైరును దొంగిలించిన ముఠాను మునగాల పోలీసులు అరెస్టు చేశారు. కోదాడ పట్టణంలో మంగళవారం డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి వాటి వివరాలు తెలిపారు. నల్లగొండ జిల్లా నిడమూరు మండలం ముప్తారం గ్రామానికి చెందిన కుంచెం కోటేశ్, రూపాని గోపి, రూపాని నాగయ్య, వరికుప్పల శ్రీను, కుంచెం విజయ్ ముఠాగా ఏర్పడి మునగాల శివారులోని నాగార్జున సాగర్ కెనాల్ పైగల ఆర్ -9 లిఫ్ట్, కలకోవ రైతు రక్షణ కమిటీ ఎత్తిపోతల పథకం లిఫ్టుకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు.. నడిగూడెం, పెన్‌పహాడ్ మండలా పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైరును దొంగిలించారు. మంగళవారం 65 నంబర్ జాతీయ రహదారి మొద్దులచెర్వు వద్ద మునగాల పోలీసులు వాహన తనిఖీలో నిందితులు పట్టుబడ్డారు. వారి నుంచి 220 కేజీల కాపర్ వైరు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై పలు కేసులు ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

సూర్యాపేటలో పలు ఇండ్లల్లో చోరీ

సూర్యాపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని బాలాజీనగర్, శ్రీరామ్‌నగర్ ప్రాంతాల్లో దొంగలు బీభత్సం సృష్టించారు. బాలాజీనగర్‌లో తాళాలు వేసి ఊర్లకు వెళ్లిన ఓ కిరాణం షాపు తోపాటు మూడు ఇండ్లలో ఇంటి తాళాలు, బీరువాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్లారు. తులం బంగారు అభరణాలు, రూ. 60వేల నగదును పోయినట్లు బాధితులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

వైద్య సిబ్బంది అంకితభావంతో పని చేయాలి

నూతనకల్, అక్టోబర్ 22 : ప్రజారోగ్య పరిరక్షణకు వైద్య సిబ్బంది అంకితభావంతో పని చేయాలని మెటర్నల్ హెల్త్ న్యూట్రిషన్ ప్రోగాం ఆఫీసర్ అనిత అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల వైద్యాధికారిని అశ్రితరెడ్డి, సీహెచ్ఓ చరణ్‌నాయక్ పాల్గొన్నారు.

నూతనకల్ : పిల్లల బరువు, ఎత్తు కొలతలను పోషణ్ ట్రాక్‌లో నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారిని ఆశ్రితరెడ్డి, వైద్య సిబ్బంది ఉన్నారు.

సీపీఎం నాయకుడు నారాయణ రాఘవరెడ్డికి సంతాపం

నారాయణ రాఘవరెడ్డి

పెన్‌పహాడ్, అక్టోబర్ 22 : మండలంలోని నారాయణగూడేనికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు నారాయణ రాఘవరెడ్డి(68) మంగళవారం అనారోగ్యంతో మరణించారు. రాఘవరెడ్డి అంత్యక్రియల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి సంతాపం తెలిపారు. సీపీఎం నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, శేఖర్, సంకరమద్ది ఇంద్రారెడ్డి, నాగిరెడ్డి శ్రావణ్‌రెడ్డి, షేక్ సైదులు, జహంగీర్, ధనియాకుల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, మండలి పిచ్చయ్య, బీఆర్ఎస్ నాయకులు నాతాల జానకిరాంరెడ్డి, మాజీ సర్పంచ్ మండలి మల్లయ్య, న్యాయవాది నారాయణ పిచ్చిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలతో పాటు నాయకులు పాల్గొన్నారు.

V.C.COLLEGE OF EDUCATION
(Affiliated to Mahatma Gandhi University)
Rayanigudem (V), Suryapet (M), Suryapet Dist. T.S.
Contact number.9866088882/5/6.

B.Ed. SPOT ADMISSIONS ON 28-10-2024

The following Students who are allotted to this college in the final phase of TS Ed-CET-2024 counselling have not been reported to the college. As per convenor orders, if they failed to report on or before 26-10-2024, these seats will be treated as cancelled and these seats will be filled in Spot Admissions at the college premises on 28-10-2024 at 10-00 am. with candidates who are qualified in TS.Ed-CET 2024

S.No.	RANK	H.T.No.	NAME	Method	Category	Alloted Category	
1.	21432	2415705098	Belli Swathi	Bio-Science	BC-D	REG_BCD_UNR_FEMALE	Not reported
2	22895	2425707218	Akkalashetti Usha Rani	Social Studies	BC_D	REG-BCA-OU_GEN	Not reported
3.	12232	2425602079	Domala Shirisha	Mathematics	BC-B	REG_OPEN_OU_FEMALE	Cancelled

Not filled in counselling seats 12 (Twelve), Not reported-02, Seat cancelled-01 total Seats are vacant (15). These Seats will also be filled along with spot admissions. Interested Candidates who got eligibility in TS Ed-CET-2024 may attend SPOT ADMISSIONS on 28/10/2024 with original certificates in the college premises.

Sd/- Principal

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

పాస్‌పోర్ట్ పోయినది
ఎదుళ్ళ సొమ్మబిందు, D/o. అంజిరెడ్డి గ్రామం అన్నెపర్తి, మం॥&జిల్లా: నల్లగొండ TS, అను నేను నల్లగొండలోని రామగిరి నుండి పానగల్ రోడ్డులో ప్రయాణిస్తుండగా నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు (నెం.V3173397) పోయినది. దొరికినవారు సంప్ర॥9052079063.
NLG-

SSC MEMO పోయినది
గాదెపాక కల్పన, D/o. గాదెపాక యాదయ్య, గ్రా॥ ఉట్లపల్లి మం॥గుర్రంపోడు, జి॥ నల్లగొండ నా యొక్క SSC Memo (రిజిస్టర్ నెం.1829601976) పోయింది. దొరికినవారు సంప్ర॥9550007258.
NLG-

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లేతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ దర్గపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777631
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తుంగతుర్తి : 9182777631

ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన

సూర్యాపేటలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 22 : పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్యయాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ రాక పోవడంతో యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు సొంత భవనాలు లేక సరైన సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేశ్‌చారి, జిల్లా కార్యదర్శి పరల సాయికుమార్, పెన్‌పహాడ్ మండల అధ్యక్షులు దుబాయ్ మల్లేశ్‌యాదవ్, లింగంపల్లి మధుకర్, అదిల్‌బాయ్, ఏర్పుల గౌతమి, అనూష, జటంగి భావిత, ప్రణవి, శైలజ, మహేశ్వరి, శాన్వి శారద, సౌజన్యం, సోని, గణేశ్ పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

నడిగూడెం : నడిగూడెం తాసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వంశీ, శ్రీధర్, శ్రీపతి, యశ్వంత్, లింగానాయక్, బన్నీ, గణేశ్, గోపి, నాగరాజు, వరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ధరణి ఆపరేటర్ జగదీశ్‌కు బెయిల్

హుజూర్‌నగర్, అక్టోబర్ 22 : ధరణి ద్వారా అక్రమ భూ బదలాయింపు కేసులో ఏ2 జగదీశ్‌కు బెయిల్ మంజూరు చేస్తూ హుజూర్‌నగర్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి మారుతి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. 10వేల పూచీకత్తు, ప్రతి శనివారం కోర్టుకు హాజరు కావాలనే నిబంధనలపై న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ప్రధాన నిందితురాలైన తాసీల్దార్ జయశ్రీ హైకోర్టులో తన తరపున బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా విచారణను కోర్టు ఈ నెల 25కు వాయిదా వేసినట్లు సమాచారం.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

చివ్వెంల, అక్టోబర్ 22 : తండ్రి అనారోగ్యంతో చనిపోవడంతో ఉన్న ఒక్క కూతురు తలకొరివి పెట్టింది. ఈ సంఘటన మండలంలోని ఐలాపురంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నార్ల సాయిలు(57) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. కూతురు రేణుక తండ్రికి తలకొరివి పెట్టింది. మాజీ సర్పంచ్ బోడపట్ల సునీతా శ్రీను, పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

కోదాడ రూరల్, అక్టోబర్ 22 : విద్యుత్ షాక్‌తో మార్బుల్ బండలు పాలిష్ చేసే కార్మికుడు మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి నల్లబండగూడెం గ్రామానికి చెందిన సైదులు నూతన గృహంలో గణపవరం గ్రామానికి చెందిన భూక్యా శ్రీను(45) మార్బుల్ బండలు పాలిష్ వర్క్ చేస్తున్న తరుణంలో మంగళవారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుని భార్య భూక్య సోని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి తెలిపారు.

హాస్టల్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 22 : ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి సోమవారం రాత్రి గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. మేళ్లచెర్వు చెందిన శివమణి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ(ఎ) హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం రాత్రి హైటెక్ బస్టాండ్ వెనుక ప్రాంతంలో గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అనంతరం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపించారు. ఆత్మహత్యాయత్నానికి కారణం ప్రేమ విషయమే అని హాస్టల్ వర్కర్లు చెబుతుండగా, కడుపునొప్పి అని తల్లిదండ్రులు అంటున్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

కోదాడ టౌన్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోదాడ పట్టణానికి చెందిన తుమ్మ హైమావతి నష్టపోయిన విషయాన్ని తెలుసుకున్న భారత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ఎస్‌రావు మంగళవారం ఆమెకు నిత్యావసర సరుకులను అందజేశారు.

పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరం అధ్యక్షుడిగా ఇంద్రబాబు

గరిడేపల్లి, అక్టోబర్ 22 : పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరం అధ్యక్షుడిగా పిడమర్తి ఇంద్రబాబు ఎన్నికైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గానుగబండ పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న ఇంద్రబాబు టీఎన్జీవో అనుబంధ సెక్రటరీ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల పంచాయతీ కార్యదర్శులు, మండల ఎంఆర్‌పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

కంటి వైద్య శిబిరం

నడిగూడెం, అక్టోబరు 22 : ఉచిత నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట లైన్ క్లబ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ కోరారు. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ సూర్యాపేట ఆధ్వర్యంలో మంగళవారం నడిగూడెం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. క్లబ్ కార్యదర్శి ఉప్పల రాజేంద్రప్రసాద్, ఏఓ పటేల్ నరసింహారెడ్డి, జి. వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయనాయక్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రావు, పవన్‌కుమార్ పాల్గొన్నారు. 250 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు.

విద్యార్థి విప్లవ సమాజానికి పునాది పీడీఎస్‌యూ

- సూర్యాపేటలో పీడీఎస్‌యూ అర్ధ శతాబ్దోత్సవ సభ

ర్యాలీ నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ విద్యార్థులు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 22 : 1974లో చారిత్రక అవసరంగా ఏర్పడిన పీడీఎస్‌యూ విద్యార్థి విప్లవ సమాజానికి పునాదులు వేసిందని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎం.చందర్, మాజీ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. పీడీఎస్‌యూ ఆవిర్భవించి 50వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం స్థానిక గాంధీపార్కులో ఏర్పాటు చేసిన పీడీఎస్‌యూ అర్ధ శతాబ్దోత్సవ సభలో వారు పాల్గొని మాట్లాడారు. పీడీఎస్‌యూలో ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్ జార్జిరెడ్డి విద్యార్థి విప్లవాలకు అరుణతారగా నిలిచారని తెలిపారు. ఈ నెల 24న ఓయూ తాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే సభలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అంతకు ముందు పట్టణంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ తీశారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, నాయకులు బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, వెంకట్‌యాదవ్, గుండు వెంకన్న, ఉదయగిరి, నాగమల్లు, నగేశ్, నర్సిరెడ్డి, వెంకన్న, భరత్, రవి, ప్రవీణ్, దేశోజు మధు, లింగయ్య, శ్రీధర్, వంశీ, వేణు, రాఖీ పాల్గొన్నారు.

పోలీసు ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 22 : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. వ్యాసరచన పోటీలు 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒక విభాగం, డిగ్రీ విద్యార్థులకు రెండో విభాగం ఉంటుందని.. తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో ఆన్‌లైన్ ద్వారా పోటీలు నిర్వహించనున్నారు. 500 పదాల్లో వ్యాసరచన రాసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సంబంధిత లింకును క్లిక్ చేసి పేరు, విద్యా సంస్థ పేరు, పోలీస్ స్టేషన్ పరిధి నమోదు చేసి రాసిన వ్యాసరచన కాపీని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. 1వ విభాగం అంశం 'విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం', 2వ విభాగం 'తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర' అనే అంశాలపై రాయాల్సి ఉంటుంది. అలాగే ఉత్సాహవంతులు, క్రియేటివిటీ కలిగిన వారికి పోలీసు ప్రతిభ చూపే షార్ట్స్ ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించనున్నారు. వరదల సమయంలో, ప్రమాదాల సమయంలో, ట్రాఫిక్ నియంత్రణలో, అసాధారణ పరిస్థితిలో పోలీసు విధులు, కేసుల డిటెక్షన్ విధానంపై క్రియేటివ్‌గా ఉండేలా షార్ట్ ఫిల్మ్‌లను అప్‌లోడ్ చేయాలి. వివరాలకు ఎస్పీ పీఆర్ఓ 7013923377 నంబర్‌ను సంప్రదించాలని పోలీసు అధికారులు తెలిపారు.

మొబైల్ ఫోన్ వాడకంపై విద్యార్థులు వ్యాసరచన పోటీలు

నడిగూడెం : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఎస్ఐ అజయ్‌కుమార్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తిరుమలగిరి : పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని ప్రగతి ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ సురేశ్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనవసరమైన యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారు.

కాలానుగుణంగా మార్పు చెందితేనే మనుగడ సాధ్యం

శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎల్ఐసీ అధికారులు

కోదాడ టౌన్, అక్టోబరు 22 : కాలానుగుణంగా వస్తున్న మార్పులను గమనిస్తూ టెక్నాలజీని అందుకుని ముందుకు సాగాలని కోదాడ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ భానుకుమార్ అన్నారు. కోదాడ పట్టణంలోని లియాఫీ కార్యాలయంలో అధ్యక్షుడు కంజుల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీమా రంగంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన మార్పులపై ఏజెంట్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్రప్రసాద్, ఏబీఎం రాము, సంఘం అధ్యక్షులు కంజుల మోహన్‌రెడ్డి, సెక్రటరీ మల్లేశ్, కోశాధికారి సోందుమియా, డివిజన్ కోశాధికారి రమణారెడ్డి, జోనల్ జాయింట్ సెక్రటరీ సూర్యనారాయణ, జోనల్ డివిజన్ నాయకులు, మోటివేటర్ అలీషాల యాదగిరి పాల్గొన్నారు.

ఒకే దేశం ఒకే ఎన్నికను వ్యతిరేకించాలి : సీపీఎం

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 22 : పార్లమెంట్, రాష్ట్ర శాసన సభలు, స్థానిక సంస్థలకు ఏక కాలంలో ఎన్నికలు(జమిలి ఎన్నికలు) జరుగాలన్న రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సులను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీఎన్ భవన్‌లో మంగళవారం జమిలి ఎన్నికలకు వ్యతిరేకించాలని కోరుతూ రూపొందించన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరారావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు యాకలక్ష్మి, వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మేకనబోయిన శేఖర్, చినపంగ నర్సయ్య, ఎం.రాంబాబు, మామిడి సుందరయ్య పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

నడిగూడెం : ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మెదరమెట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. రత్నవరంలో ఆయన మాట్లాడారు. అనంతరం శాఖ కార్యదర్శిగా కన్నెబోయిన సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, ముత్యాలు, వీరాంజనేయులు, సైదులు, ఉప్పలయ్య, శంకర్, వెంకట్, రాములు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : జమిలీ ఎన్నికలను ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా నాయకుడు నాగారపు పాండు డిమాండ్ చేశారు. పట్టణంలోని అమరవీరుల సార్మక భవనంలో మాట్లాడారు. పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, బ్రహ్మం, సైదులు, శ్రీను, ఖాసీం, నరసింహాచారి, వీరస్వామి పాల్గొన్నారు.

నూతనకల్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ కోరారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.

హుజూర్‌నగర్ రూరల్ : జమిలీ ఎన్నికలు నిర్వహించొద్దని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. మండలంలో కరక్కాయలగూడెం గ్రామశాఖ మహాసభలో ఆయన మాట్లాడారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ

కోదాడ టౌన్, అక్టోబర్ 22 : కోదాడ పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని మంగళవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏ